దంపతులు చెరో దేశంలో ఉంటూ సంసారం సాగించుకోడం నేను 1960లోనే చూసినా, అప్పుడది ఒక కథావస్తువుగా నాకు స్ఫురించలేదు. 'తూలిక' సైట్ ప్రారంభించిన తరవాత నాకు రకరకాల ప్రశ్నలు వస్తున్నాయి. ఒకటి... పెళ్లి ఎందుకండీ? అని. రెండోది... తన కుటుంబాన్ని గాలికొదిలేసి చేసే సంఘసేవే ముందండీ అని. ఈ రెండు ప్రశ్నలకి సమాధానంగా నాకు కలిగిన ఆలోచనలే ఈ కథ.

మనిషికి మనిషి ఆలంబన. అయితే ఆ ఆలంబనే పారమార్థికమై, తనదైన కుటుంబం పట్ల తన ధర్మాన్ని నిర్లక్ష్యం చేసే మనస్తత్వం ఎందుకు ఎలా ఏర్పడుతుందంటే?...

# ఆనందో బ్రహ్మ...

నిడదవోలు మాలతి

ఇండియా వెళ్తే మనవాళ్లతో కన్నా రైళ్లలో గడిపే కాలం ఎక్కువ. ఈ మూలొకరూ, ఆ మూలొకరూ ఉండి, రారా అంటూ ఆప్యాయంగా పిలిచేస్తూంటారు. పదివేల మైళ్ల దూరంలో ఉన్న మనకి కావల్సింది అదే కనక కాదనలేం. ఆపైన ఉండే కులదేవతల మాట సరేసరి.

నేను దక్షిణాది తిరుగుళ్లు ముగించుకుని తూర్పు క్షైత్రయాత్రకి బయల్దేరాను జీటీలో. ఈ స్లీపరు కోచీలు పడ్డాక ప్రయాణం బాగానే ఉంటోంది. బెర్తుమీద తువాలు పరుచుకుని ఒళ్లో ఇండియాటుడే పడేసుకుని కాళ్లు ముడుచుక్కూచుని కిటికీలోంచి చూస్తున్నాను.

హఠాత్తుగా నా మోకాలిమీద ఏదో తగిలినట్టయి. ఇటు తిరిగాను. నా మీదకి వాలి నా మొహంలోకి చూస్తోంది ఓ చిన్నపాప కౌతుకంతో. అయిదారేళ్లుంటాయేమో.

నేను చిన్నగా నవ్వేను.

"నా పేరు సినిమా తార" అంది కళ్లు తిప్పుతూ.

"ఆహాఁ" అన్నాను. ఆ పిల్ల వెనకనున్న పిల్లాడు, రెండేళ్లుంటాయేమో, సీటు మీద కెక్కడానికి నానా తంటాలూ పడుతున్నాడు. నేను చేతులు పుచ్చుకు పైకి లాగేను. సీటెక్కగానే నా ఒళ్లోకి వచ్చేశాడు కుర్రాడు. ఇద్దరూ నా మొహంలోకి చూస్తూ కబుర్లు మొదలెట్టారు. వాళ్ల మాటలు నాకట్టే అర్థంకాకపోయినా హావభావాలు చూస్తూ ఆనందిస్తున్నాను.

"అయ్యయ్యో" అంటూ అవతలి సీటులో కూచుని పుస్తకం చదువుకుంటున్న తల్లి గబగబా వచ్చింది. అంతవరకూ చూడలేదేమో...

"ఏఁవనుకోకండి. పిల్లలికి బొత్తిగా కొత్తాపాతా లేదు" అంది క్షమాపణ చెప్పుకుంటూ.

"ఫరవాలేదులెండి. పిల్లలంతే మరి" అన్నాన్నేను.

ఆవిడ నా మొహంలోకి పరీక్షగా చూస్తూ, "యూయస్ మొహాలు ఇట్టే పట్టేస్తారు మా పిల్లలు వేటకుక్కల్లా" అంది. ఆ ఉపమానానికి నవ్వొచ్చింది నాకు. పిల్లల కంత చొరవెలా వచ్చిందో కూడా విశదమైంది.

పిల్లాడిని నా ఒడిలోనుండి తీసుకోబోతే వాడు మరీ బల్లిలా అంటుకుపోయాడు నా ఎదన. ఆ తల్లి మొహంలో కించిదరుణిమ. తను కూడా నాకెదురుగా కూచుంటూ, నెమ్మదిగా మాట కలిపింది, "మా అమ్మ దగ్గిర చేరికొ" అని ఓ క్షణం ఆగి మళ్లీ అంది, "మీకు కొంచెం మా అమ్మ పోలికలున్నాయి."

ఆవిడ పోయి ఆరు నెలలయిందిట. పిల్లాడు అమ్మమ్మకోసం బెంగపెట్టుకున్నాడు. చెల్లెలి పెళ్లికి వెళ్తోంది. ఆ అమ్మాయి తన చేతికింద పని చేస్తున్న అబ్బాయిని చేసుకుంటానని రెండేళ్లుగా పట్టు పట్టుకు కూచుంది. ఇంట్లో వాళ్లు ఇంత కాలం ఒప్పుకోలేదు. ఇప్పుడు తల్లి పోవడంతో హడావుడిగా లగ్నం పెట్టేశారు. ఏడాదిలోపున కన్యాదానం చేస్తే ఆ తల్లికి పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని.

మళ్లీ వాడిని అందుకోబోయింది. "ఫరవాలేదులెండి" అన్నాను వెన్ను నిమురుతూ.

"మా అమ్మ పేరు కరుణ" అంది తార.

"తమ్ముడి పేరేమిటి?" అన్నాను మాట కలపాలి కదా అని.

"వాడి అసలు పేరు చాలా పె...ద్ద... పేరు. కాని మేం శాంబాబు అంటాం" అని నామీదకి వొంగి, రహస్యం చెబుతున్నట్టు "నేను చీంబాబంటాను' అంది. నేను చిన్నగా నవ్వి తలాడించాను అర్థం అయినట్టు.

"వాగుడు కాయ. మీరు పొమ్మనాలి కాని దానికై అది ఆపడం జరగదు" అంది కరుణ.

తార నా చేతిలో ఇండియాటుడే చూపిస్తూ, "డాడీ" అంది. నాకు తికమకయింది. నేను కరుణవేపు చూశాను... ఆ బొమ్మలో వ్యక్తికి తండ్రి పోలికలున్నాయేమో, నాకు వాళ్లమ్మ పోలికలున్నట్టు! కరుణకి నా అనుమానం అర్థంఅయింది.

"లేదులెండి. వాళ్ల నాన్నే" అంది నవ్వి.

మళ్లీ ఆ బొమ్మ చూశాను. ఆజానుబాహువూ. ఆయతోరస్కుడూ, రావిశాస్త్రిగారి నుందుల భీముడిలా ఆరుగురు ఆడవాళ్లు హాయిగా నిద్రపోవచ్చు ఆ ఛాతీమీద. ఆపైన సహృదయుడూ, సంస్కారీ... ఎటసెటరా!



"మీకు తెలీదా?" అనడిగింది కరుణ. ఏం చెప్పనా అని ఆలోచిస్తున్నాను. మళ్లీ తనేఅందుకుంది. "ఫరవాలేదులెండి. అమెరికాలో ఆయన్ని తెలీని వాళ్లుండరు."

"మీ తిరుగుప్రయాణం ఎప్పుడు?" అన్నాను మాట మారుస్తూ.

"ఎక్కడికి?"

"అదే, అమెరికాకి"

"నేనూ పిల్లలూ ఇక్కడే ఉంటాం" అంది అతి సాధారణంగా. "డిస్టెంట్ రిలేషన్ షిప్పు మీ అమెరికాలో మామూలే కదా"

రాష్ట్రాలు దాటిన బాంధవ్యాలు విన్నానుకాని సముద్రాలు దాటిన సంసారం నాకు ఇదే మొదలు. ఆ ముగ్గురినీ మళ్లీపరీక్షగా చూశాను, నమ్మలేనట్టు. ఆ అమ్మాయికి పట్టుమని ముప్పయ్యేళ్లుంటాయో ఉండవో! ఆయనక్కడ పోకెట్‌నైఫ్‌తో లోకం మరమ్మత్ చేస్తుంటే ఈవిడిక్కడ ఇద్దరు పిల్లలతో ఓ చిన్న స్కూల్లో పంతులమ్మగా జీవనం సాగిస్తూంది.

నిదానంగా, తనలో తాను మాటాడుకుంటున్నట్టు చెప్పసాగింది. "పొరపాటు పడకండి. మమ్మల్ని చాలాప్రేమగా చూసుకుంటారు. ఏడాదికోమారు తప్పకుండా వస్తారు. లేకపోతే పిల్లలు మరీ నాన్న అంటే గోడమీద బొమ్మే కాబోలు అనుకునే ప్రమాదం ఉంది కదా. వచ్చినప్పుడల్లా వారం రోజులు తప్పకుండా పిల్లలతో గడుపుతారు. ప్రతినెలా తప్పకుండా కావలసినంత, నిజానికి కావలసిన దానికంటే ఎక్కువే పంపిస్తారు..."

"నయమే" అన్నాను అంతకన్నా ఏం అనాలో తోచక.

కరుణ లేచి వెళ్లి బుట్టలోంచి రెండు బత్తాయి పళ్లు పట్టుకొచ్చింది. ఒకటి నా చేతిలో పెట్టి, రెండోది ఒలిచి, పిల్లలకి తొనలు పెడుతూ, మళ్లీ కొనసాగించింది. "మొదట్లో నాకర్థం కాలేదు. అంతా అయోమయం. నాలుగు నెలలు తిరిగేసరికి తెలిసింది ఆయన జీవనసరళి. ఆ దేశంలో అడుగట్టగానే మనవాళ్లెవరెవరు ఎక్కడెక్కడున్నారో కనుక్కున్నారు. వాళ్లేం చేస్తున్నారో కనుక్కున్నారు. వాళ్ల యిష్టాయిష్టాలేమిటో, వారి అవసరాలేమిటో, అంతస్థులేమిటో, ఆంతర్యాలేమిటో...వొకటేమిటి...అడక్కండి. మొత్తం యూయస్లో తెలుగుల తెరగులెల్ల వారికి కరతలామలకం."

తను నా మొహం చూసి నవ్వింది. "హాఁ హాఁ! నిజంగా కాదండీ. ఆయన పడే అవస్థలూ, చేసే ఆర్భాటాలూ చూస్తే అలా అనిపిస్తుంది ఎవరికైనా. పొద్దు పొడిచింది మొదలు అర్ధరాత్రి వరకూ ఫోనుమీదో, కారుమీదో, బారుల్లోనో, కాన్ఫరెన్సుల్లోనో అయిపోతుంది. త్రివిక్రముడి అష్టబాహువుల్లా... సెల్ఫోనూ, వాల్ఫోనూ, కాల్‌ఫార్వర్డూ, కాల్ వెయిటింగూ, కాలరైడీ, బీపరూ, పేజరూ, ఇంకా ఈమధ్యకాలంలో ఏవొచ్చాయో మరి..."

నాకు గందరగోళం అనిపించింది ఆ అమ్మాయి ధోరణి. నిజం చెబుతూందా, నన్నూ నా (అమెరికా) జాతినీ హేళన చేస్తూందా?

"మీరసలు అమెరికా వెళ్లలేదా?" అనడిగాను. ఆవిడ మమ్మల్నలా వెక్కిరించడం నాకు నచ్చలేదు.

"అయ్యో, వెళ్లకపోతే ఎలా? ఆ బోరు దక్కునా? కులంలో వెలి కాదూ? వెళ్లాను. ఆరునెలలున్నాను. ఒల్ల మాలిన సుఖాలు. కళ్లు తిరిగాయి. మొహం మొత్తింది."

"ఓపలేక వచ్చేశారే మిటి?"

"లేదండీ. సుఖాలు వద్దనేవారెవరు? సుఖంగా ఉన్నంత సేపు బాగానే వుంటుంది."

కరుణ ఆగిపోయింది ఏదో ఆలోచిస్తున్నట్టు. నేనూ నిశ్శబ్దంగా చూస్తున్నాను. గత సంచిక తరువాయి కోసం.



** ** **

కరుణ అనంతాల్లోకి దృష్టిసారించి, తన కథ సాగించింది. అప్పటికింకా శాంబాబు పుట్టలేదు. తార ఒక్కతే పాప. ఆనందు తన ఉద్యోగంతోనూ, ఇతర వ్యాపకాలతోనూ తలమునకలై తిరుగుతూంటే, కరుణ ఇంటినీ, పిల్లనీ, వచ్చేపోయే వారినీ చూసుకుంటూ కాలం గడుపుకుంటుండగా...

ఒకనాడు...

అలవాటుగా, మధ్యాహ్నం వేళ పాపని తోపుబండిలో వేసుకుని షికారుకి వెళ్లింది పార్కువేపు. పార్కులో ఉయ్యాలలూ, కొయ్యగుర్రాలూ

"పొరపాటు పడకండి. మమ్మల్ని చాలా ప్రేమగా చూసుకుంటారు. ఏడాదికోమారు తప్పకుండా వస్తారు. లేకపోతే పిల్లలు మరీ నాన్న అంటే గోడమీద బొమ్మే కాబోలు అనుకునే ప్రమాదం ఉంది కదా. వచ్చినప్పుడల్లా వారం రోజులు తప్పకుండా పిల్లలతో గడుపుతారు. ప్రతినెలా తప్పకుండా కావలసినంత, నిజానికి కావలసిన దానికంటే ఎక్కువే పంపిస్తారు..."

అవీ ఉన్నాయి. ఆ చుట్టు పక్కలున్న మరో నాలుగైదు ఇళ్లల్లో తల్లులు తమ పిల్లల్ని కూడా అక్కడికి తీసుకొస్తారు. ఆ కబురూ, ఈ కబురూ ... ఊసులాడుకుంటారు. "మన పల్లెల్లో నీళ్ల బావి దగ్గరో, వీధివసారాలోనో ఉన్నట్టుంటుంది. అవే కబుర్లు టీవీలో అయితే మల్టీమిలియన్ డాలర్ బిజినెస్" కరుణ ఊపిరి తీసుకోడానికన్నట్టు ఓ క్షణం ఆగింది. "ఆ రోజూ ఏవో కబుర్లు చెప్పుకుంటున్నాం పిల్లల్ని ఉయ్యాలలూపుతూ. అంతలో ధన్‌మని పెద్ద చప్పుడు... మొదట ఫ్లాట్‌టైర్ కాబోలనుకుని అటు చూశాం అందరం... ధన్...ధామ్... ధామ్...ఒక్క వుదుటున పిల్లనందుకుని హడావుడిగా... హుటాహుటిగా... ఏమైంది...అమ్మో... రక్తం... అయ్యో.. చిందర వందర... ఎగిరిపడుతున్న మాంసపు ముక్కలు...తొడతొక్కిడి..ఉరుకులు... పరుగు... పద... గో... గో... రన్..రన్... ఏడుపులు... పెడబొబ్బలు.. అయ్యో...ఎవరది అక్కడ లుమ్మ చుట్టుకు... రామా!

ఎవరు? ఎందుకు"

నలుగురైదుగురు కుర్రాళ్లు...తుపాకులు పేల్చేస్తున్నారు. అకారణంగా...విరగబడి నవ్వుతూ... మారణహోమం... దక్షయజ్ఞం... నలుదిక్కులా.

తుళ్లిపడుతున్న ఎర్రటి నెత్తురు చుక్కలు... మసకమసకగా...

ఏదీ సరిగా కంటి కానడంలేదు...

కరుణ ఇంటికెలా వచ్చిపడిందో తెలీదు. తలుపులెలా తీసిందో మెదడు కందడంలేదు. భగవంతుడా! ఎక్కడున్నావు? ఏవండీ! ఆనందూ! ఎక్కడున్నారు? మన పిల్ల! ఏరీ.. అమ్మా! నాన్నా... అన్నయ్యా! చిన్నప్పటి సుందరి...పక్కింటి రవణ...ఎక్కడున్నార్రా మీరంతా...ఇంత బతుకూ ఇందుకా?

గడగడ వొణికిపోతూ ఓ మూలకి నక్కి కూచుంది కరుణ పాపని గుండెల పొదువుకుని...

ఎంతసేపో...

ఆఖరికి...కొన్ని యుగాల తరవాత...ఆనందు వచ్చాడు. కారు రేడియోలో విన్నాడుట విషయం. ఆవేళప్పుడు కరుణ పాపని తీసుకుని పార్కుకి వెళ్లడం అతనికి ఎరికే! హడావుడిగా ఇంటికొచ్చాడు.

"హమ్మయ్య. మీరిద్దరూ బాగానే వున్నారుకదా. ఎంత భయపడిపోయానో తెలుసా?" అన్నాడు.

కరుణ అయోమయంగా అతడిని చూసింది.

"నీకేం అవలేదు కదా. పాపకేం దెబ్బలు తగల్లేదుకదా. అయినా ట్రోమా ఉంటుంది. సైకియాట్రిస్టుతో అపాయింట్‌మెంట్ తీసుకో. నేను వెళ్లాలి. అంగోలాలో ఆర్తులకోసం నిధులు వసూలు చేస్తున్నాం. మధ్యలో వచ్చేశాను. నేనక్కడ లేకపోతే ఆరునెలలుగా పడ్డ పాటు గాలి కొట్టుకుపోతుంది."

పాఠం ఒప్పజెప్పినట్టు గబగబా ఆ నాలుగు ముక్కలూ వల్లించేసి ఆనందు వెళ్లిపోయాడు.

కరుణకి ఆ క్షణంలో తెలివొచ్చింది. సకల సౌకర్యాలూ, అష్టయిశ్వర్యాలతో తులతూగే ఈ సంపన్న దేశంలో తమకి తక్కువైందేమిటో అర్థం అయింది.

"నేనిక్కడ వుండలేను. పదండి ఇండియా పోదాం" అంది కరుణ ఆనందుతో. కొంతకాలం వాదోపవాదాలయిం తరవాత, "సరే, నువ్వు ముందెళ్లు. నేను ఇక్కడ పనులు ముగించుకుని, మరో ఉద్యోగం చూసుకుని వస్తాను" అన్నాడతను, తాను నెగ్గలేనని అర్థం చేసుకుని. ఆవిడ అతని మాట నమ్మి వచ్చేసింది. ఎనిమిదేళ్లయింది. అతనింకా తన పనులు ముగించుకుంటూనే వున్నాడు.

** ** **

"ఇంట్లో మిమ్మల్ని పాపనీ పట్టించుకోకుండా, అంగోలాలో సంతానానికి సేవా?" అన్నాను చిరాకును దాచుకుంటూ.

"మీరింకా పెరటిదోవనే వున్నారాంటీ. వీళ్లకేదో హృదయం వుంటుందనీ, దానితో వాళ్లు సదా సద్వివేచన చేస్తారనీ మీ ఆశ"అంది కరుణ నా అమాయకత్వానికి జాలి పడుతున్నట్టు.

"హయ్యో రామా! ఆయనే వుంటే...అని ఏదో సామెత చెప్పినట్టూ... కొందరికి హృదయం ఉండాల్సినచోట వొట్టి డొల్లండీ. వారికి కావల్సిందల్లా ఆడంబరం."

"అందరూ అంతేనంటావా?"

"అలాగననులెండి. ఉంటారు నూటికీ కోటికీ ఒకరో ఇద్దరో. మిగిలిన వారిది మాత్రం బుట్ట బొమ్మల అట్టహాసం. నిజం చెప్పాలంటే వీరి అభిమానాలూ, ఆత్మీయతలూ నాలుక చివర్నుంటాయి. తియ్యగా మాటాడతారు. ఆ తీపికి చుట్టూ చేరే చీమలూ, భజన సంఘాలూ, అదుగో, అలాటి ప్రచారాలూను" అంది నా చేతిలో వున్న పత్రిక కొనకళ్ల చూస్తూ.

అమాయకంగానే కనిపిస్తున్నా ఘటికురాలే అనిపించింది. "అయితే అలాటివాళ్లు పెళ్లెందుకు చేసుకుంటారూ?" అన్నాను సవాలు చేస్తున్నట్టు.

"అదొక లాంఛనం అనుకోండి, కుస్తీపట్లకి ముందు కరచాలనం చేసుకున్నట్టు. కుటుంబం కూడా శ్రీవారి ముద్రలాటిదే...కుటుంబరావుగారనుకుంటూ అన్నట్టు జ్ఞాపకం... స్త్రీజాతిని ఉద్ధరించడానికి సిద్ధాంత రీత్యా ఆసక్తిగలవారిలో కూడా కొందరికి స్త్రీల పట్ల నిరసన ఉండవచ్చు అని. ఆడగొంతులపట్ల ఆసక్తి ముదిరితే ఈడగొంతులు వినిపించవు."

ఆ అమ్మాయి చతురతకు అబ్బురపడక తప్పలేదు నేను.

"గోదావరి వస్తూంది. వంతెన మీద బండి పోతుంటే నండూరివారు చెప్పినట్టు గుండె గొంతుకలోన కొట్లాడతాది. ఎన్నిసారులు చూసినా తనివితీరదు. ఆనందు గోదావరిలో దిగమంటాడు. మీరు చెప్పండి గోదావరిలో దిగనా? రాజమండ్రిలో దిగనా?" అంది నావేపు చిలిపిగా చూస్తూ. కళ్లలో చమకులు, అధరాల దరహాసం.

> "నీ తత్వాన్ని బట్టీ, నీ సంస్కారాన్ని బట్టీ నీకూ నీ పిల్లలకీ తగిన నిర్ణయం నువ్వు చేసుకున్నావు. ఆవిడ సంస్కారానికి తగ్గట్టు ఆవిడ మాటాడింది. ఒడ్డున కూచుని ఈతమీద ఉపన్యాసాలు ఇవ్వడం తేలిక"

నవ్వేవారిని చూసి నవ్వుతూందా? బాధపడుతూందా? నేనే నా పైత్యం ముదిరి వెర్రి ఆలోచనలు చేస్తున్నానా? కాకమ్మ కథలు అల్లుకుంటున్నానా?

"యూ స్టుపిడ్!"

ఇద్దరం ఒకేసారి ఉలికిపడి అటు తిరిగాం. ఎదటి బెర్తుమీద ఆవిడని మేం గమనించలేదు. ఆవిడ మాత్రం మా మాటలు వింటోంది అని అప్పుడే అర్థం అయింది మా యిద్దరికీను.

"అతనలా నాటకాలాడుతూంటే నువ్విక్కడిలా నోరు మూసుక్కూచున్నావా?" అంది ఆవిడే మళ్లీ.

"ఏమిటి మీరనేది?" అనడిగింది కరుణ.

"నిన్నూ, పిల్లల్నీ ఇక్కడ గాలి కొదిలేసి, అతనక్కడ జల్సాలు చేస్తూంటే నువ్వేలా ఊరుకున్నావు అనీ. నేనయితే అతణ్ణి కోర్టుకీడ్చి ముప్పుతిప్పలూ పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించేదాన్ని."

కరుణ మాటాడలేదు. ఆ మనసులోని మథనమేమిటో పోల్చుకోవడం కష్టం.

నేను ఆ ఎదటి మనిషివేపు ఆసక్తిగా చూస్తున్నాను. నలభైపైనే ఉండొచ్చు. కట్టిన పట్టుచీరా, నిలువెల్లా వజ్రవైఢూర్యాలూ ఆమె ఐశ్వర్యాన్ని చాటుతున్నాయి. కనకమహాలక్ష్మిలా సుఖాసీనురాలై తన ఔన్నత్యాన్ని చాటుతూంది.

"నీలాటి మెతక మనుషులుండబట్టే మగాళ్ల ఆటలు చెల్లుతున్నాయి. అతనేం చేస్తున్నాడన్నావూ? సాఫ్టువేర్ ఇంజినీరా? ఎంత సంపాదిస్తున్నాడో తెలుసా?"

"మీకు తెలుసా?"

"నాకేమిటి, ఎవరినడిగినా చెబుతారు. ఖచ్చితంగా కాకపోయినా ఉజ్జాయింపుగా చెప్పగలను."

"నేను ఖచ్చితంగానే చెప్పగలను" అంది కరుణ సీదాగా.

"ఇంకేం మరి. నాకు తెలిసిన లాయరొకాయన ఉన్నారు. పిలిచి మాటాడు. రాస్కెల్ని అంత తేలిగ్గా ఒదలకు. అతని సంపాదనలో నీకెంత హక్కుందో తెలుసా?"

ఇద్దరం తెల్లబోయాం. పెద్ద యుద్ధానికే సన్నద్ధం అవుతోందావిడ. కరుణకి అదేమంత రుచికరంగా లేదన్నది తేటతెల్లమే!

"మాకు డబ్బుకేం లోటులేదండీ. బాగానే పంపిస్తారు" అంది.

"సొల్లు కబుర్లు కట్టిపెట్టు. నువ్వు అమెరికాలోనే ఉంటే అయే ఖర్చులో అర్ధభాగం కూడా నీకు ముట్టడంలేదు తెలుసా. అక్కడి సౌకర్యాలు ఇక్కడేవీ? హుమ్. డబ్బిస్తున్నాడు, ఉంపుడు కత్తెకి ఇచ్చినట్టు."

తృళ్లి పడ్డాను. నా గుండెలు దడదడా కొట్టుకున్నాయి క్షణకాలం. ఆదమరిచి రాయి విసిరింది మూర్ఖురాలు! తగలరాని చోట తగిలింది ఆ చిన్నదానికి.

నా ప్రాణం చివుక్కుమంది.

కరుణ మౌనంగా లేచి చీర కుచ్చెళ్లు సరి చేసుకోసాగింది.

ఎదటి సీటులో ఆడమనిషి అంతటితో పోని



వ్వలేదు. "కన్నబిడ్డల్ని దిక్కుమాలినవాళ్లలా వదిలేసి, వూరివారిని సాకుతూంటే చూస్తూ ఊరుకుంది పిచ్చిమొహం."

కరుణ చివ్వున తలెత్తి చురుగ్గా చూసింది ఆవిడవేపు. "నేనుండగా నా పిల్లలు దిక్కుమాలిన వాళ్లెలా అవుతారు?" అంది.

ఆ కనకమహాలక్ష్మి ఏం అనుకుందో మరి మాటాడలేదు.

"స్టేషనొస్తూంది. సామాను దింపుకోవాలి" అంది నా చేతిలో పిల్లాడిని తీసుకొనే యత్నం మరోసారి చేస్తూ. "దా.. మామయ్య వస్తాడు" మామయ్య పేరు వినగానే శాంబాబు తల్లి చేతుల్లోకి మారిపోయాడు గువ్వపిట్టలా.

"స్టేషనుకెవరైనా వస్తారా?" అన్నాను. సామాను అట్టే లేకపోయినా, పిల్లలతో దిగాలికదా. నాకు ఎలాగైనా మళ్లీ మాట కలపాలని తహతహగా ఉంది.

"మా అన్నయ్య వస్తాడండీ" అంది కరుణ. తనుకూడా అదే అవకాశం కోసం చూస్తున్నట్టు.

రాజమండ్రి స్టేషనులో రైలాగింది. అన్నగారు వీళ్లకోసం ఎదురుచూస్తున్నాడు. ముందు పిల్లల్ని అందించి, తరవాత సామాను అందించి, తనూ దిగింది. రెండడుగులేసి, గిరుక్కున వెనుదిరిగి, కిటికీ దగ్గరకొచ్చి, "మీరడగలేదేం?" అంది కరుణ.

"ఏమని?"

"నాకూ ఉంచుకున్న మనిషికీ తేడా ఏమిటని?"

ఛెళ్లున కొరడాతో కొట్టినట్టు తృళ్లిపడ్డాను. రైలు కదుల్తోంది. "నీ తత్త్వాన్ని బట్టీ, నీ సంస్కారాన్ని బట్టీ నీకూ నీ పిల్లలకీ తగిన నిర్ణయం నువ్వు చేసుకున్నావు.ఆవిడ సంస్కారానికి తగ్గట్టు ఆవిడ మాటాడింది. ఒడ్డున కూచుని ఈతమీద ఉపన్యాసాలు ఇవ్వడం తేలిక" అన్నాను.

"ప్రయాణం బాగానే సాగిందా? కుంకలిద్దరూ వేపుకు తినలేదు కదా!" అంటూ ఆప్యాయంగా కుశల ప్రశ్నలేస్తున్న ఆ అన్నగారినీ, ఆ కుటుంబాన్నీ కనిపించినంతమేరా చూశాను. కిటికీ వూచలకి నెన్నుదురు కొట్టుకుంటుంటే.

** ** **

మొత్తమ్మీద దేశాటన ముగించుకుని కొంప చేరుకున్నాను మూడువారాల తరవాత. ఇంటి కొచ్చేసరికి ఆన్సరింగ్ మెషీను మీద పదిహేను మెసేజీలున్నాయి. అందులో నాలుగు సురేఖ నించి. ముందు ఇంట్లో పన్లు చూసుకుని, పిలుద్దాం అనుకుంటుండగానే, మళ్లీ ఫోను మోగింది. సురేఖే!

"బావున్నావా?" అన్నాను యధాలాపంగా.

"బాగానే వున్నాను ఆంటీ" అంది నీరసంగా. అందులో బాగానే ఉన్న ధ్వని లేదు.

"నిజం చెప్పు. మళ్లీ ఏమైనా గొడవలు జరిగాయా?" అన్నాను. నా పెద్దరికం నిలబెట్టుకుంటూ.

"మీరెప్పుడొస్తారు ఆంటీ?" అంది దాదాపు ఏడుపు గొంతుతో.

కొంపలు మునిగినట్టే ఉంది. ఏం చెప్పను? తెల్లారితే ఆఫీసు. ఉన్న శలవంతా ఇండియా ప్రయాణానికయి పోయింది.

"నాలుగురోజులు ఓపిక పట్టు. శనివారం తప్పకుండా వస్తాను" అన్నాను. సరేనంది.

"ఇంతకు ముందోసారి ఎవరో బ్రహ్మంగారు వస్తూ ఉండే వారన్నావు. ఆయన రావడం లేదేమిటి ఇప్పుడు?"

"ఈమధ్య ఆయనకూడా రావడం తగ్గించేశారు. నాలుగుసార్లు పిలిస్తే ఒకసారి కనిపిస్తారంతే. ఆయన ఎదురుగా ఉన్నంతసేపు ఈయన కుదురుగానే ఉంటారు. అయినా, తాటిచెట్టు ఎక్కేవాణ్ణి ఎంతకని ఎగసన తోస్తాం?"

అనుకున్నట్టుగానే, శనివారం పొద్దున్నే లేచి బయల్దేరాను. కారులో వెళ్తే నాలుగ్గంటలు, విమానం ఎక్కితే రెండువందల డాలర్లు. అంచేత నాకు కారులో వెళ్లడమే తేలిక. నేను అక్కడికి చేరే సమయానికి వీరన్న కూడా ఇంట్లోనే ఉన్నాడు.

** ** **

"సిగపూవు వాడకుండా, నన్నెవరైనా ఇంట్లో కూచోమంటే హాయిగా కూచుంటాను. వీధిలోకెళ్లి అడ్డమైన వాళ్లకీ వంగి వంగి సలాములు చేసుకుంటూ ప్రతిక్షణం ఉంటుందో ఊడుతుందో తెలీని ఉద్యోగం కోసం వెంపర్లాడుతూ గడుపుకు రావడం ఎందుకోసం? నీకోసం, పిల్లలకోసం కాదూ? బుద్ధి గడ్డి తిని మీ భారం నెత్తినేసుకున్నట్టున్నాను" అన్నాడోసారి అతను.

సురేఖా, వీరన్నా ఇద్దరు పిల్లల్తో ఈ దేశం వచ్చి ఏడాదవుతోంది. రాగానే అందరు తెలుగువారిలాగే, మనవాళ్ళ గురించి వాకబు చేస్తుంటే గాలివాటుగా నేను తగిలేను. మా మధ్య పెద్ద చుట్టరికాలేమీ లేవు. వంశక్రమం తిరగతోడితే, ఏ బీరకాయపీచు సంబంధమో దొరుకునేమో. నేనంతగా పట్టించుకోలేదు. పుట్టినరోజులకీ, పండుగలకీ పిలుస్తూంటుంది. ఆ అమ్మాయి పిలిచినప్పుడు వెళ్లి నాలుగు కబుర్లు చెప్పి ఏదో సరదాగా కాలక్షేపం చేసి వచ్చేస్తూంటానంతే.

వచ్చి నాలుగు నెలలైనా తిరక్కముందే కలతలు ప్రారంభమయాయి. ఇంతాచేస్తే పెద్ద తగువులేమీ కాదు. వడ్లగింజలో బియ్యపుగింజ. దేశం కాని దేశం. తెలుగుతప్ప మరోభాష రాదు సురేఖకి. పెద్ద కుటుంబంలో మసలిన పడుచు. బిక్కుబిక్కుమంటూ రోజంతా ఇంట్లో ఒకత్తె కూచోడం విసుగూ, వీధిలో కెళ్లడానికి భయం. వీరన్న మరీ అంత అభ్యుదయ భావాలు కలవాడు కాడు.

"ఇంట్లో ఊరికే కూచుంటే నాకేం తోచడం లేదు, డ్రైవింగ్ నేర్చుకుంటాను" అంది సురేఖ ఒకసారి.

"ఎందుకూ నేను తీసుకెళ్తాను కదా ఎక్కడికి కావలిస్తే అక్కడికి. బోలెడు ఇన్సూరెన్సు, అదో ఖర్చు" అన్నాడు. ఇల్లూ, పిల్లలూ, టీవీ, ఎడతెగకుండా వచ్చేపోయే స్నేహితులూ ఉండగా ఆడదానికి తోచకపోవడం ఏమిటి అని ఆశ్చర్యపోతాడతను.

"సిగపూవు వాడకుండా, నన్నెవరైనా ఇంట్లో కూచోమంటే హాయిగా కూచుంటాను. వీధిలోకెళ్లి అడ్డమైనవాళ్లకీ వంగివంగి సలాములు చేసుకుంటూ ప్రతిక్షణం ఉంటుందో ఊడుతుందో తెలీని ఉద్యోగం కోసం వెంపర్లాడుతూ గడుపుకురావడం ఎందుకోసం? నీ కోసం, పిల్లలకోసం కాదూ? బుద్ధి గడ్డితిని మీ భారం నెత్తినేసుకున్నట్టున్నాను" అన్నాడోసారి అతను.

అంతగా తోచకపోతే పక్కింటి పిల్లల్ని బేబీసిట్ చెయ్యమన్నాడు. కాలక్షేపంగానూ ఉంటుంది. నాలుగు రాళ్లు కళ్ల చూస్తాం అన్నాడు. అదీ కాకపోతే మరో పాపనో,బాబునో మనమే కందామా అనికూడా అన్నాడు సరదా పడిపోతూ. సురేఖ మరి మాటాడలేదు.

ఆ రోజుల్లోనే బ్రహ్మంగారితో పరిచయం అయింది.

సురేఖా వాళ్లకి ఆయన పరిచయం అయిన కొత్తలో నెలకోమారుతో మొదలై, వారానికో మారు, నాలుగు రోజులకోమారూ... క్రమంగా ఇంచుమించు రోజూ కనిపించడం, ఇక్కడే భోజనాలూ, అనతికాలంలోనే వరసగా జరిగిపోయాయి. అదే సమయంలో వీరన్నకి ఉద్యోగం పోవడం, మరో ఉద్యోగం దొరక్క మనశ్శాంతి లోపించడం, దాంతో ఇల్లాలిమీదా పిల్లలమీదా కసుర్లూ, విసుర్లూ- వీటి మధ్య బ్రహ్మంగారి పరిచయం ఒక వరమే అయింది ఆ దంపతులకి. వీరన్న బయట ఉద్యోగంకోసం పడే అవస్థలు సురేఖకీ, సురేఖ అశాంతికి కారణాలు వీరన్నకీ వివరంగా బోధిస్తూ సమయానికి తగు మాటలాడుతూ వారి కాపురం నిలబెట్టి ఒక సత్కార్యం సాధించారాయన. త్వరలోనే ఆ దంపతులకి ఆయన తల్లీ, తండ్రీ, గురువూ, దైవం, హితుడూ, సఖుడూ ఎటసెటరా అయిపోయారు.

ఏదో మాటల సందర్భంలో సురేఖ నాకీ సంగతులు చెప్పినప్పుడు, నాకెందుకో చిత్రంగా అనిపించింది.

"ఆయనకేం ఇల్లూ, వాకిలీ, పెళ్లాం పిల్లలూ లేరేమిటి?" అన్నాను.

"ఉన్నార్ట" అంది సురేఖ. ఎక్కడ? అని తనూ అడగలేదు, నేనూ అడగలేదు!

** ** **

హాల్లో తిరుగుతుండగా, "బామా అంకుల్" అంటూ పిల్లలు ఇద్దరూ ఉత్సాహంగా అరిచారు. నేనూ సురేఖ అటు చూశాం.

సురేఖ నెమ్మదిగా అటు అడుగులేస్తూ, "ఆయనే బ్రహ్మంగారు" అంది.

ఆయన పక్కనే ఓ పాతికేళ్ల అమ్మాయి ఉంది. పిల్లలిద్దరూ ఆయన కాళ్ళు చుట్టేశారు. వాళ్లకి ఆయన దగ్గిర చాలా చనువున్నట్టే కనబడుతోంది. ఆయన మాత్రం అంతగా ఆనందించినట్టు నాకనిపించడంలేదు.

"అంకుల్, మీరసలు రావడమే లేదు. మాకేం బాగులేదు" అంది సురేఖ.

(తరువాయి 21వ పేజీలో)

స్థానం నుండి కనుమరుగవుతున్న కాలంలో కొత్తగా ఉర్దూ భాష ఆ స్థానం ఆక్రమించింది.

ఈ కాలంలో పట్టణీకరణ జరిగినా శాస్త్రదృష్టి మాత్రం పెరగలేదు. వ్యవసాయం, పరిశ్రమ, వ్యాపారం వంటి రంగాలలో పాత విధానమే కొనసాగింది. ముందుచూపు, వర్తమాన కాలానికి అనుగుణమైన మార్పు లేక కొత్త శాస్త్ర భావనలు, సాంకేతిక దృక్కోణాలు లేకపోయాయి. ఆనాటికే యూరపు సముద్రాలూ, ఖండాలూ దాటి భూగోళం మీద కొత్త ప్రదేశాలను కనుక్కుంటున్నది. కొలంబస్ అమెరికాను కనుక్కున్న రోజున బాబర్ పసి పిల్లడు. బాబర్ ఆగ్రాలో అడుగుపెట్టేనాటికి మెగిలన్ అనేవాడు ప్రపంచాన్ని చుట్టివచ్చాడు. కొపర్నికస్, మైకెలాంజిలో, లియోనార్డ్ డావిన్సి, మాకియావెల్లి లాంటి ఉద్దండులు బాబర్ సమకాలీనులు. షేక్స్పియర్, కెప్లర్, గెలీలియో, అక్బర్, జహంగీర్‌లకు సమకాలీనులే. ఔరంగజేబు, న్యూటన్‌లు ఏకకాల జీవులు. ఆ రకంగా యూరప్ శాస్త్ర సాహిత్య రంగాలలో అభివృద్ధి చెందుతూ పైకి ఎగబాకుతుంటే ఇక్కడ మొగలాయిలు, వారి తాబేదార్లు చాలామంది అధోముఖస్థులవుతూ పోయారు. ఈ కాలంలోనే భారతదేశంలో వివిధప్రాంతాల్లో రాజ్యం చేస్తున్న పరిపాలకులు కూడా కడితే కోటలు కట్టారు. లేదా కావ్యాలు రాసో, వింటూనో కాలం వెళ్ళబుచ్చారు. మతాన్ని పోషిస్తూ, ఆలయాలు నిర్మిస్తూ సంగీత నాటకాలకి పరిమితమయ్యారు. ఈ సంప్రదాయమే ఈనాటిదాక కొనసాగుతోంది.

శాస్త్రజ్ఞాన వాతావరణం చాలావరకు తగ్గిపోవడం వల్ల కేవలం సాహిత్యం వరకే పరిమితమై అన్ని సమస్యలకు,అభివృద్ధికి, సమాజంలో అన్ని కోణాలను ఈ దృక్పథంలోంచే చూడ్డం జరిగింది. కేవల సాహిత్యం, కవిత్వం మాత్రమే సమాజాన్ని సంపూర్ణంగా మారుస్తుందనే భావనలకు కొందరైనా పరిమితమయ్యారంటే తప్పులేదు. మధ్యయుగాల బలీయ సంస్కృతి మీద ఆధునికత వేసిన ప్రభావం ఎంతటిదో ఊహించవచ్చును.అందుకే ఆంగ్లేయుల కాలంలో కూడా శాస్త్రజ్ఞానం అంతగా ముందుకు సాగలేదు. పైగా ఈ పాలకవర్గం అందుకు తగిన వాతావరణం కల్పించలేదు.ఐనా కొందరు ఈ రంగంలో కొంత కృషి చేశారు.

**3**

కేవలం సాహిత్య భాషా క్షేత్రంలో పనిచేసిన వాళ్ళ కన్నా భిన్నంగా దేశభాషల్లో శాస్త్రజ్ఞానం, పఠన గ్రంథాల కోసమైనా పరితపించిన కొమర్రాజు లక్ష్మణరావు పంతులు గారిని ప్రథమంగా పేర్కొనాలి.

ఇంగ్లీషులో కన్నా శాస్త్ర పఠన గ్రంథాలు తెలుగులో రావాలని ఈ రంగంలో విశేషకృషి సల్పాడు. జీవితాన్ని అర్పించాడు. అంతేకాదు తెలుగులో విజ్ఞాన సర్వస్వాలను వెలువరించాడు. తన అక్కగారైన బండారు అచ్చమాంబచే చరిత్ర రచన చేయించాడు.కథలూ, వ్యాసాలూ రాయించాడు. అబలా సచ్చరిత రత్నమాల (1901) లో అచ్చేయించాడు.

నల్లగొండ జిల్లాలోని దేవరకొండలో అక్షరాభ్యాసం చేసి చిన్నతనంలోనే మహారాష్ట్ర వెళ్ళి అక్కడ మేధావిగా గుర్తింపు పొందాడు. మునగాల రాజా వద్ద దివాన్‌గా ఉండి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించాడు. విజ్ఞానచంద్రికా గ్రంథ మండలి ఏర్పాటు చేసి ఎన్నో గ్రంథాలు అచ్చేయించాడు. వాటిని చదువుకోవడానికి గాను ఆనాడు నిజాం ప్రభువుల అధీనంలో ఉన్న హైదరాబాద్‌లో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం (1904) స్థాపించాడు.

మరాఠీ, తమిళం, ఆంగ్లం, తెలుగు వంటి భాషల్లో నిష్ణాతుడైన కొమర్రాజు చాలామంది సాహిత్యసుప్రసిద్ధుల కన్నా ఎంతో విలువైన, అవసరమైన కృషి చేశాడు. అతడిని గుర్తు చేసుకోవడం అంటే శాస్త్రజ్ఞానాన్ని తెలుగులో వ్యాప్తి చేసిన విశిష్టమైన కృషిని గుర్తు చేసుకోవడమే.

మనకిప్పుడు ఇలాంటి మార్గంలో పని చేసే వ్యక్తులు కావాలి. శాస్త్రజ్ఞాన దృష్టి లేని సాహిత్యం కేవలం ఊహలకు, కల్పనకే పరిమితమవుతుంది. కొమర్రాజు వారు 13-07-1923 నాడు మదరాసులో మరణించారు.

# ఆనందో బ్రహ్మ...

(తొమ్మిదో పేజీ తరువాయి)

"లేదమ్మా, ఈ మధ్య పనులతో తీరడంలేదు. వస్తాను. వీరన్న బావున్నాడా? ఉద్యోగం ఏమైనా దొరికిందా?" అని, పక్కనున్న అమ్మాయి వైపు తిరిగి, "మనవాళ్లే, నీ తరవాత అంతటి అప్పురాలనుకో సురేఖ" అన్నారు.

నాకెందుకో ఈ సంభాషణ అంతా తెచ్చిపెట్టుకున్నట్టుగానే అనిపించసాగింది. బ్రహ్మంగారు కూడా ఎప్పుడెప్పుడా అన్నట్టు దిక్కులు చూస్తున్నారు.

సురేఖ "రండి, వీలయినపుడు" అని ఆయనతోనూ, "పోదామా ఇంక" అని నాతోనూ ఒకే వాక్యంలో స్వస్తి చెప్పేసింది ఆ సంభాషణకి, ఇంక భరించ లేనన్నట్టు.

దారిపొడుగునా ముభావంగానే వుంది. ఇంటికి చేరగానే ఫ్రిజ్‌లో వున్నవి మైక్రోవేవ్‌లో వెచ్చబెట్టుకు భోజనాలయేయనిపించుకున్నాం. పిల్లలు వాళ్ల గదుల్లోకి వెళ్లిపోయింతరవాత, "ఇప్పుడు చెప్పు" అన్నాను సురేఖతో.

"ఏం చెప్పను?"

"ఏదో ఆలోచనలో ఉన్నట్టున్నావు. ఏమైంది?"

"ఏం లేదాంటీ. బ్రహ్మంగారి మాట ఆలోచిస్తున్నాను"

"అదే ఏమిటని?"

"అదే. ఇందాకా మాల్లో... నీ తరవాత నీ అంతటి అప్పురాలన్నారే..."

నేను నవ్వేశాను ఈర్ష్యా అంటూ.

సురేఖ నవ్వలేదు. "అది కాదు ఆంటీ. మేం ఆయన్ని కలుసుకున్న తొలిరోజుల్లో సరిగ్గా ఇలాంటి సంభాషణే జరిగింది.అప్పట్లో ఆయన పక్కనున్నది నేనూ" అంది సాలోచనగా.

సురేఖ ఆలోచిస్తున్నది ఎక్కువ తక్కువల గురించి కాదు, బ్రహ్మంగారి మనస్తత్వం గురించి!

మరో పది నిముషాలు ఆ కబురూ ఈ కబురూ చెప్పి తన గదికి వెళ్లిపోయింది.

నేను మాత్రం ఆ బ్రహ్మంగారి తత్త్వం గురించే ఆలోచిస్తున్నాను.

కొందరు ప్రతివారితోనూ ఆప్యాయంగానే ప్రాణం పెట్టి మరీ మాటాడతారు. నిజంగా ప్రాణం పెడతారా అంటే ఏమో! ఒకరి తరవాత ఒకరిని... కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోడమే వారి ఉద్యోగం... క్రెడిట్ కార్డుల మీద బతికినట్టు. అలా ఆదుకుంటూ పోవడంలో కొన్ని సదుపాయాలున్నాయి. మోకాటిలోతు నీటిలో ఈతలాగ. గట్టిగా భవబంధాలు చుట్టుకోవు. అలాటి బంధనలు ఏర్పడే సూచనలు కనిపించగానే విదిలించుకు లేచిపోతారు. ఒక విధమైన పిరికితనం కావచ్చు. పొరిగిళ్లలో సరదాగా కాలక్షేపం చేస్తూ తిరిగే నిక్షేపరాయుళ్ల నెవరినైనా చూడండి. పొరిగిళ్లలో వారు చూపించే హుషారు. ..

హుషారనగానే తలవుకొచ్చింది ఇండియాలో ఆనందు సంగతి. ఆ ఆనందే ఈ బ్రహ్మం కాదుకదా! కావచ్చు. కరుణ చెప్పిన కథకీ సురేఖ కథకీ చాలా సామ్యం ఉంది. ఆ పత్రికలో బొమ్మ నేనంతగా పరికించి చూడలేదు కాని వాళ్లు ఏ పాత బొమ్మో ప్రచురించి ఉండవచ్చు. జె.బి.ఆనంద్ అని చూసినట్టు గుర్తు.

ప్రాణికోరేది సుఖమూ, మనశ్శాంతీ... వాటికోసమే నానా తాపత్రయాలూను, ఓ పక్క తన సుఖం, మరో పక్క మనిషి అండా కూడా కావాలి. ఈ రెంటికీ ఎదురుచుక్క అయితే?

వ్యవస్థ ఏర్పడినప్పుడే నియమాలూ ఏర్పడ్డాయి. పొరుగువాడు సుఖంగా ఉంటేనే మనకి సుఖం అన్న నీతి కావచ్చు. మతం పేరుతో పరలోక సుఖం అందిచ్చినా, ప్రజాస్వామ్యం పేరుతో ఇహలోక సుఖాలు ఎరచూపినా ఆంతర్యం ఒకటే. ఆ మతమూ ఈ ప్రజాస్వామ్యమూ చేసిన కట్టడికీ సొంత సుఖాలకీ పొంతన కుదరకపోతే అడ్డదారులు, చుట్టుదారులూ శరణ్యం. ఎలా చూసినా తన సుఖం కోసమే నానా అవస్థలూ అనిపిస్తోంది...

అక్కడ కరుణా, ఇక్కడ సురేఖా, వీరన్నా, ఆనందు, బ్రహ్మంగారూ, లేక బ్రహ్మానందం... వీరందరిలో ఎవరు ఎవరికి ఆలంబన అంటే ఆ పరబ్రహ్మమే చెప్పాలి.

ఆహా! ఆనందో బ్రహ్మ!!